

భువనగిరి అర్బన్ : మన్నా చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


భువనగిరిలోని గాస్పెల్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు

ఆకట్టుకున్న భక్తిగీతాలాపన

చర్చిల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. అన్ని ప్రధాన చర్చిలతోపాటు మండల కేంద్రాల్లోని చర్చిల్లోనూ క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసుప్రభువుకు కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు సందేశం, బోధనలను వివరించారు. ఏసుప్రభువును కీర్తిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు చర్చిల్లో క్రీస్తుజననం గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన పశువుల పాకలు ఆకట్టుకున్నాయి. ప్రజాప్రతినిధులు హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకంక్షాలు తెలిపారు. భువనగిరి పట్టణంలోని మన్నా చర్చిలో జరిగిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాస్టర్లు, ఫాదర్‌లు, క్రైస్తవులు, నాయకులు పాల్గొన్నారు.


భువనగిరిలోని గాస్పెల్ చర్చిలో ప్రార్థన చేస్తున్న చిన్నారులు


యాదగిరిగుట్ట : బాహుపేట చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి తదితరులు


భువనగిరిలోని మన్నా చర్చిలో పాటలు పాడుతున్న యువతులు


రామన్నపేటలో కేక్ కట్ చేస్తున్న క్రిస్టియన్లు



భువనగిరిలోని మన్నా చర్చిలో డ్యాన్స్ చేస్తున్న యువతులు


భువనగిరిలోని గాస్పెల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు, పాస్టర్లు


భూదాన్‌పోచంపల్లిలో ఏసుక్రీస్తు బోధనలు వివరిస్తున్న పాస్టర్


భువనగిరిలోని సెయింట్ థామస్ చర్చిలో..




తుర్కపల్లిలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు


ఆత్మకూరు(ఎం)లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు